రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

పిబ్రవరి 14, 2014

# పార్లమెంటులో గందరగోళం కాంగ్రెస్ చేతగానితనాన్ని బయట పెట్టింది

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

యు.పి.ఎ.కి పాలించాలనే కోర్కె లేకుండాపోయిందని మేము పదేపదే చెప్పాము. దానికి రాజకీయ నిర్ణయాలను తీసుకొని, అమలు చేసే శక్తి ఉన్నదా అన్నది ప్రశ్నార్థకముగా మారింది. ఈ రోజు జరిగిన సంఘటనలు అది తెలంగాణా రాష్ట్రాన్ని సృష్టించాలనే ప్రతిపాదన నుండి ఉత్పన్నమైన ఈ పరిస్తితిని యు.పి.ఎ. ప్రభుత్వ నిర్వహించ డానికి చేతగాని తనంవలన జరిగింది. కాంగ్రెస్ పార్టీ కూడా ఈ విషయంలో నిలువునా చీలింది. ఆ పార్టీ యెక్క ప్రధానంగా ఆంధ్ర ప్రదేశ్ నుండి వచ్చిన పార్లమెంటు సభ్యులు సభ నిర్వహణకు ఆటంకం కలిగించే ప్రయత్నం చేసారు. ఆ రాష్ట్రంలో ప్రభుత్వం స్తంభించి పోవడానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి తోడ్పడుతున్నారు.

ఈ రోజు లోక్ సభలో జరిగిన పరిణామాలు భారత పార్లమెంటరీ విధానానికి తీరని దెబ్బ. అపాయమైన, నిషేదించిన వస్తువులను పార్లమెంటు సమావేశాలను అడ్డుకొనేందుకు వాడారు. అక్కడ ఏమి జరిగిందో తెలియని పరిస్థితుల్లో పార్లమెంటు సభ్యులు ఉన్నారు. దీనితో బీజేపీ వ్యవహరించిన తీరును పోలిస్తే, తెలంగాణా, సీమంధ్ర ప్రాంతాల నుండి వచ్చిన బీజ్పి సభ్యులు తెలంగాణా ఏర్పాటుకు మద్దతునిస్తూ, దానికి తోడు సీమాంధ్ర ప్రజల న్యాయమైన కోర్కెల తీర్చాలని కోరుతున్నాము. శోచించదగిన విషయం ఏమిటంటే, యు.పి.ఎ. ఈ విషయంలో పూర్తిగా విఫలమయ్యింది. ఇప్పటి సంక్షోభం పూర్తిగా ఈ విఫలత వల్లనే జరిగింది. ఈ పరిస్తితి దుర్నిర్వహణకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే పూర్తిగా బాధ్యత వహించాలి. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సరైన ప్రణాళిక బద్ధంగా వ్యవహరించి, దాని సభ్యులను అది అదుపులో పెట్టి ఉంటే ఈ రోజు జరిగిన 'వేషాలను' ఎదుర్కోవలసి వచ్చేది కాదు.

✶✶✶✶✶